మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పండిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలి

పాతపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

రైతులతో సమస్యలు తెలుసుకుంటున్న కవితక్క

పెబ్బేరు, నవంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వనపర్తి జిల్లాలో నిర్వహించిన జనం బాటలో భాగంగా ఆదివారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసుకున్న రైతులతో వారు మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసే వడ్ల తేమశాతాన్ని నిర్ణయించకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గత 20 రోజుల నుండి వడ్లను ఆరబెడుతున్నప్పటికీ తేమశాతం 12కు మించకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు, వర్షం కారణంగా రైతులు ఆరబోసుకున్న వడ్లు నానకుండా కవర్లను సమకూర్చాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలని కోరారు. అనంతరం పాతపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సమస్యపై మాట్లాడుతూ సగంలో నిలిచిపోయిన డబల్ బెడ్రూం పనులను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని లేనిపక్షంలో ప్రజల కోసం పోరాడుతామని తెలియజేశారు. గ్రామ ప్రజలతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జాగృతి నాయకులు పెబ్బేరు మండల నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

మహిళలకు ఆర్థిక స్వావలంబన

కాంగ్రెస్ లక్ష్యం

మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి

బిజినపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని, మహిళా ఆర్థిక స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆదివారం ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిళలకు చీరలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పనులు చేపట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసి బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు వసతి మెస్ చార్జీల పెంపు లాంటి అనేక పథకాలను మహిళలకు ఉపయోగపడే విధంగా అనునిత్యం మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. పదేళ్ల కాలంలో మహిళలను పట్టించుకోని నాయకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించి తనకు బలంగా నిలవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ - మిగతా3లో..

విజ్ఞతతో ఆలోచించి

కోటీశ్వరులు కావాలి

ఆర్థిక స్తోమత లేకున్నా లక్షల్లో ఖర్చుపెట్టి ప్రవేటు పాఠశాలల్లో చేర్పించడం.. పోటీలు పడి లక్షలు ఖర్చు పెట్టి ఫంక్షన్‌లు చేసి అప్పులపాలు కావొద్దు పిల్లలలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి ప్రతి మహిళ రూపాయి రూపాయి కూడా పెట్టి పొదుపును పాటించాలి రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల నవంబర్ 23, ప్రభాతవార్త: ప్రతి మహిళ రూపాయి రూపాయి కూడా పెట్టి పొదుపును పాటించాలని తెలంగాణ రాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మహిళలను కోరారు. ఆదివారం నాడు తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సారే పంపిణీ కార్యక్రమం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలంలో మంత్రి చేతుల మీదుగా చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక స్తోమత లేకున్నా లక్షలు ఖర్చు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం, సరైన శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేస్తుండటం, పుట్టు చీర, పుట్టు పంచె ఫంక్షన్‌లు అని పోటాపోటీగా లక్షల్లో ఖర్చు చేస్తూ ఎంత సంపాదించిన, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చిన అప్పుల పాలవుతున్నారని వివరించారు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తారని, పోటీ పరీక్షల్లో రాణించలేని, అంతంత పరిజ్ఞానం ఉన్న వాళ్ళు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తారు. అలాంటప్పుడు పిల్లలను ఉత్తమ ఉపాధ్యాయుల వద్ద పాఠాలు నేర్చుకునేందుకు పంపకుండా నాణ్యతలేని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి లక్షల్లో ఖర్చు పెట్టి అప్పుల పాలవడం ఎంతవరకు సమంజసమని మహిళలను ప్రశ్నించారు. ఇప్పటికైన మహిళలు విజ్ఞతతో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పాటించడం, ప్రతి రోజు ఇంటిల్లిపాది కనీస వ్యాయామాలు చేయడం, అనవసర ఆర్భాటాలు, ఖర్చులు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి కోటీశ్వరులు కావాలని మహిళలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ భీమ్య నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటి న ప్రతి మహిళకు ఇందిరమ్మ సారి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బాగుపడాలని ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ సహకారం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తే కుటుంబం బాగు చేస్తుందని మహిళలకే క్యాంటీన్‌లు, పెట్రోల్ బంక్‌లు, ఇందిరమ్మ ఇళ్లు, రాయితీ రుణాలు తదితర అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. తాత ముత్తాతల నుండి ప్రజలు ఇప్పటికీ -మిగతా3లో..

షార్ట్ ఫిల్మ్ టు

బిగ్ స్క్రీన్

- కంటెంట్ రైటర్ నుంచి డైరెక్టర్ దాకా..
- ఎడిటింగ్ నుంచి ఎడిటర్ దాకా
- రాయినిపల్లి నుంచి రామోజీఫిల్మ్ సిటీ వరకు..
- యువ దర్శకుడిగా రాణించి..
- నాలుగు ఉత్తమ అవార్డులు వరించి..
- సినిమా రంగంలో రాణిస్తున్న బాలబ్రహ్మం

జబర్దస్త్ అప్పారావు నుంచి ఉగాది పురస్కార్ అందుకుంటున్న బాలు

రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు వంశీకృష్ణ

ఇందిరా మహిళా శక్తి, చీరల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల, నవంబరు 23 ప్రభాతవార్త : మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో జరిగిన తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి, చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ అంటేనే ఉక్కు మహిళ అని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో మహిళలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను మహిళల ద్వారా చేయిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు వెన్నంటి ఉందన్నారు. ఒకప్పుడు మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ఒప్పుకునే పరిస్థితి లేదని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకులో ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలను ముందుకు తీసుకొచ్చి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాలను ముందుండి నడిపిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, డిఆర్‌డిఓ అదనపు పిడి రాజేశ్వరి, మామిళ్ళపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, ఐకెపి ఎపిఎం బాలచందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి సునీత, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీను, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్య గౌడ్, అంతటి శేఖర్ గౌడ్, ఐకెపీ సిబ్బంది, మండలంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

268 గ్రామ పంచాయతీల

రిజర్వేషన్లు గెజిట్ విడుదల

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి, నవంబరు 23 ప్రభాతవార్త: త్వరలో జరుగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వనపర్తి జిల్లాలోని 268 గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జిల్లా కలెక్టర్ గెజిట్ విడుదల చేశారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఆర్డీఓ సుబ్రమణ్యం ఐడిఓసి సమావేశ మందిరంలో జిఒయంఎస్ నెంబర్ 46 తేది 22 అనుసరించి రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రకారం రొటేషన్ పద్ధతిలో బిసి రిజర్వేషన్లు డెడికేషన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆర్డీఓ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కేటగిరీలకు సంబంధించిన మహిళా రిజర్వేషన్లను రాజకీయ నాయకుల సమక్షంలో డిప్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ఎంపీడీఓల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు విడుదల చేస్తున్న ఆర్డీవో

పిల్లల మర్రి దర్గాలో

వైభవంగా గందోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొని దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు..

వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

చాదర్ సమర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని పిల్లల మర్రిలో హజ్రత్ సయ్యద్ షా జమాల్ హుస్సేనీ చిష్టి (ర), హజ్రత్ సయ్యద్ షా కమల్ హుస్సేనీ చిష్టి (ర)ల 650వ గందోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు.. ముఖ్య అతిథిగా హాజరై చాదర్ సమర్పించి ప్రత్యేక - మిగతా3లో..

ఎస్పీ రావుల గిరిధర్‌కు,

ఘనమైన వీడ్కోలు...!!

బాల్యవివాహాల నిర్మూలన సైబర్ నేరాల నియంత్రణలో మార్గదర్శక కృషి

సేవలో క్రమశిక్షణ విలువల్లో నిబద్ధత

జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్పి

ఎస్పిని సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, నవంబరు 23 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బదిలీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సేవలను స్మరించుకుంటూ ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. తన పదవీ - మిగతా3లో..

మహిళా సాధికారతే లక్ష్యం

మహిళల పేరిట ఇందిరమ్మ ఇల్లు : దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

మహిళలతో ఎమ్మెల్యే జీఎంఆర్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

చిన్న చింతకుంట, నవంబరు 23 ప్రభాతవార్త : మహిళల సాధికారతే లక్ష్యంగా పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అన్ని రంగాలలో ముందుంటుందని వారు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఆ దిశగా రేవంత్ ప్రభుత్వంమహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారి పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని వారు కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులునిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్‌ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారే పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని, ప్రజల అండదండలు, ప్రేమ, ఆశీస్సులు మా ప్రజా ప్రభుత్వం పై ఉండాలని వారు కోరారు. మండలంలో 8969 మంది మహిళలకు చీరలు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో 25 లక్షలతో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. 20 లక్షలతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ విద్యుత్ దీపాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్ రంజిత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్, శేఖర్, సాకలి అశోక్, ఖాజమైనుద్దీన్, డిఆర్‌డిఓ నరసింహులు, డిపిఎంలు రామ్మూర్తి, రాము నాయక్, ఏటీఎం నాగమణి, మహిళా సంఘాల సభ్యులు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలలో తపోవన్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

దేవరకద్ర, నవంబరు 23 ప్రభాతవార్త: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో శిశు స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన నిత్యశ్రీ ప్రథమ స్థానంలో బహుమతి సాధించింది. మాధ్యమిక స్థాయిలో తపోవన్ పాఠశాల చెందిన రేవంత్ రెడ్డి ప్రథమ స్థానంలో గెలుపొందారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన నిత్యశ్రీ రేవంత్ రెడ్డి ఈనెల 30వ తేదీన హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు శిశు, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయిల నుండి నలుగురు విద్యార్థులు జిల్లా నుండి ఎంపీకవగా అందులో ఇద్దరు విద్యార్థులు తపోవన్ విద్యార్థులు అవడం పాఠశాలకు గర్వించదగ్గ విషయమని ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాషా, తిరుపతయ్య, కురుమూర్తి, స్వామి ,నాగరాజు, అనురాధ, ఉమా, సబీహ బేగం, ఉమా, పావని, అనిత ,భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక,లత, గౌతమి, శ్రావణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి మారుపేరుగా సత్యసాయిబాబా

ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలి: ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్

సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ట్రైనీ కలెక్టర్

నారాయణ పేట, నవంబరు 23 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లా కేంద్రంలో సత్య సాయి బాబా జయంతి సందర్భంగా శతజయంతి ఉత్సవాలను కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో అధికారి కంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ట్రైనీ కలెక్టర్ నివాళులర్పించారు.సాయిబాబా చేసిన విద్య, వైద్యం, సేవారంగాల్లో విశిష్ట కృషిని కొనియాడారు. జిల్లాలో నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపుల ఏర్పాటు ద్వారా తాగునీటి సరఫరా అందించిన సేవలను గుర్తుచేశారు. ప్రభుత్వం అందించే ఉచిత పథకాల మాదిరిగానే సత్యసాయి ట్రస్ట్ కూడా విద్య, వైద్యం ఇతర సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, డీవైఎస్ఓ వెంకటేష్, శివరాజ్, విజయ్ కుమార్ కనిగిరి, మాజీ కౌన్సిలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు

నవాబుపేట, నవంబరు 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ పర్వతాపూర్ మైసమ్మ దేవస్థానంలో నేటి నుండి 26 తేదీ బుధవారం వరకు ధ్వజస్తంభ పున: ప్రతిష్ఠ కార్యక్రమ మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఆలయ ఈవో నరసింహులు, ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్లు గోపాల్, కృష్ణయ్య ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలియజేశారు. నేడు సోమవారం గణపతి పూజ, గోవు పూజ, అంకురార్పణ, గణపతి హోమం, 25న మంగళవారం నవగ్రహ సర్వతోభద్ర మండల పూజ, మహా మంగళహారతి కార్యక్రమం 26న బుధవారం ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం వేద మంత్రాల నడుమ ప్రతిష్ఠాపనా కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించనున్నారని దీనికి ముందు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులతో పాటు వేద పండితులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయనున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భక్తుడు ధ్వజస్తంభ దాత తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కె.సంతోష్ కుమార్ తండ్రి బాలకృష్ణయ్యలు, ఆలయానికి వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు

మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి

డివైస్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

మక్తల్ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఆదివారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరిలు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మోత్సవాల ప్రచార రథం ప్రారంభం

ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్

మల్దకల్ నవంబర్ 23, ప్రభాతవార్త ; అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆది మధ్యాంతరహితుడు ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి జెండా ఊపి ప్రచార రథం ప్రారంభించారు. ఈనెల 25 నుండి వచ్చే నెల 6 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రచార రథం ద్వారా గద్వాల, వనపర్తి, నారాయణపేట, కర్నూల్ తదితర ప్రాంతాలలో భక్తులకు బ్రహ్మోత్సవాల కరపత్రాలు, గోడపత్రికలను అందజేసి ప్రచారం కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సీతారాం రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, బాబురావు, చంద్రశేఖర రావు, వీరారెడ్డి, వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

నారాయణ పేట, నవంబరు 23 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాలో నేడు సాయంత్రం 6:00 గంటల నుండి మంగళవారం సాయంత్రం 6:00 గంటల వరకు మొత్తం 24 గంటలు నీటి సరఫరాను నిలిపివేయాల్సి వస్తుందని తెలియజేశారు.క్రిస్టియన్‌పల్లి,మహబూబ్‌నగర్ సమీపంలో 1200 ఎంఎం పైపులైన్‌ను ఎన్‌హెచ్‌రోడ్డు విస్తరణలో భాగంగా మార్చేపనులు జరుగుతున్నందున ఈ అంతరాయం తప్పనిసరి అయింది. పైపులైన్ మార్పిడి పనులు పూర్తయ్యేవరకు రాంరెడ్డి గూడెం నీటి శుద్ధీకరణ ప్లాంట్‌నుండి మహబూబ్‌నగర్ పురపాలకకు పాక్షికంగా,అలాగే మన్యంకొండ వాటర్ ట్రీట్మెంట్‌ప్లాంట్ నుండి మహబూబ్‌నగర్,పేటజిల్లాలోని 258గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అదేవిధంగా పేట, మక్తల్, దేవరకద్ర పురపాలకలకు కూడా పూర్తి స్థాయిలో నీటిసరఫరా నిలిపివేయబడుతుంది.ప్రజలందరూ ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని సహకరించాలని డి.శ్రీనివాస్, కార్యనిర్వహక అభియాన్ మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ వారు తెలిపారు.

ఎస్‌సీ బాలుర వసతి గృహం వనభోజన సందడి

వన భోజనాలు చేస్తున్న విద్యార్థులు

ధన్వాడ, నవంబరు 23 ప్రభాతవార్త : ధన్వాడ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ధన్వాడ ఎస్‌సీ బాలుర వసతి గృహ విద్యార్థులు స్థానిక భారతగట్టు వద్ద వనభోజనాన్ని నిర్వహించారు. సంక్షేమ శాఖ ఆదేశాలతో తొలిసారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పండ్ల తోటలు, కూరగాయల తోటలు, వివిధ రకాల పంటలు, సూక్ష్మసేద్యం, స్ప్రింక్లర్ విధానం, కోళ్ల పెంపకం వంటి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే భారతగట్టు చారిత్రక విశేషాలను స్థానిక రైతులు వివరించగా, విద్యార్థులు ఆటలు-పాటలతో వనభోజనాన్ని ఆనందంగా గడిపారు. ప్రభుత్వం మొదటిసారి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం తక్షణమే పీఆర్సీ ప్రకటించాలి

ఎస్‌టి యుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్

పదవి విరమణ పొందుతున్న ఒగ్గు సుదర్శన్ సన్మానిస్తున్న ఎస్‌టియు టిఎస్ నాయకులు

ఉప్పునుంతల, నవంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ నూతన పిఆర్సి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తక్షణమే ప్రకటించాలని ఎస్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సదానందం గౌడు, జుట్టు గజేందర్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎసిఆర్ గార్డెన్ లో జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి, రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ ఇఓ, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జీవో 190 ప్రకారం ఇంటర్ లోకల్ డిప్యూటేషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇందులో పాఠశాల విద్యాశాఖ హేతుబద్ధీకరణ పేరుతో ఖాళీ పోస్టులకు ఆంక్షలు విధించడం సరికాదన్నారు. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ లో ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి వినయం ఇవ్వాలని, దానికి అవసరమైన విద్య హక్కు చట్టం సవరణ చేయాలని. ఈ సందర్భంగా టంగాపురం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయుని గా పనిచేస్తున్న ఒగ్గు సుదర్శన్ పదవి విరమణ సందర్భంగా వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి, విష్ణుమూర్తి, జీవన్ కుమార్, స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టియు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు ప్రధాన కార్యదర్శి సంఘం మురళి, రాష్ట్ర బాధ్యులు హనుమంత్ రెడ్డి, పి.సతీష్, రవి శేఖర్, రమేష్, ప్రభాకర్, అర్జునయ్య, బాల్ నరసింహ, జిల్లా నాయకులు కర్ణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయ నాయకులు సురేందర్ రెడ్డి, ఎం.సుదర్శన్, సింగోటం, ఇంద్రసేనారెడ్డి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు నారాయణ గౌడ్, విక్రమ్, భాస్కర్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, పాండు, కృష్ణయ్య, రాజు, నందకిషోర్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, బాల స్వామి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమాజంలో దేశభక్తిని పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

నగర సంఘ చాలక్ డా.మదన్ మోహన్ రెడ్డి

నారాయణ పేట, నవంబరు 23 ప్రభాతవార్త : వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజంలో దేశభక్తిని పెంపొందించడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధానలక్ష్యమని నగరసంఘ చాలక్ డా.మదన్‌మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్వహిస్తున్న జన జాగరణ అభియాన్ విజయదశమి పర్వదినం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనట్లు అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి వాడ, బస్తీలోని హిందూ కుటుంబాలను సందర్శిస్తూ, సంఘ లక్ష్యాలు, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోని సేవా ఈ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం కరపత్రాలు, భారతమాత స్టిక్కర్లు, పుస్తకాలను ఇంటింటికి అందజేస్తున్నట్లు వివరిం చారు సమాజంలో శాశ్వతమైన మార్పు తీసుకురావడాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్ఎస్ఎస్ రూపొందించిన పంచ పరివర్తన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ భావన, పౌర విధులు అనే ఐదు అంశాలను దేశంలోని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ అంశాలపై జన జాగరణ అభియాన్ కొనసాగుతుందని తెలిపారు హిందూ సమాజాన్ని సంఘ విద్రోహ శక్తుల నుండి రక్షించేందుకు ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ ప్రభాకర్, నగర కార్యవాహ చంద్రకాంత్, బాలమురళి,కందికొండ రఘు,జుట్టు శ్రీనివాస్,కోన సాయి తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది

ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఆత్మకూర్ నవంబర్ 23,ప్రభాతవార్త; రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజు ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి మరియు బాలకృష్ణాపురం గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే కాకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా అభ్యున్నతి కోసం పనిచేస్తుందని వారు అన్నారు. గత పాలకులు పంపిణీ చేసిన చీరలను మహిళలను అవమానపరిచే విధంగా ఉన్నాయని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు మహిళల గౌరవాన్ని పెంచే విధంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలోని ప్రతి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను ముంబారంగా పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, తుకారాం నాయక్, శేఖర్, రఫీక్,గణేష్, తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలో ఎంపికైన కర్ని పాఠశాల విద్యార్థినులు

ఖోఖో క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలతో కోచ్

మక్తల్ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త : ఈ నెల 21న నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా పరిషత్ పాఠశాల తుడుకుర్తిలో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్ 17 ఖో ఖో విభాగంలో కర్ని పాఠశాల విద్యార్థినులు వై.శశిరేఖ, ఎన్.శివానిలు నారాయణపేట జిల్లా ఖోఖో జట్టు తరపున పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. ఎంపికైన విద్యార్థినులు శశిరేఖ, శివాని ఈనెల 24 నుండి 26 వరకు పతంగి పాఠశాల, యాదాద్రి భువనగిరి జిల్లా లో జరిగే 69 వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీలలో పాల్గొంటారని బి.రూప తెలిపారు. ఈ బాలికలు ఇద్దరూ గత రెండు సంవత్సరాల నుండి జాతీయస్థాయి ఖోఖో క్రీడల్లో ప్రతిభ కనపరచారని ఆమె తెలిపారు. పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన బాలికలను, నిత్యం విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్న, అందుకు కృషిచేసిన పిడి బి.రూపను అభినందించారు. ఎన్ఐఎస్ ఖోఖో కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బి.రూప రాష్ట్ర స్థాయి ఖోఖో టెక్నికల్ అఫీషియల్‌గా యాదాద్రి భువనగిరికి ఆటలు ఆడించుటకు తరలి వెళ్లినట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన బాలికలను, కోచ్ పిడి బి.రూపను రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేతి కృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం అభినందించారు.

రాజకీయ నాయకుల కనుసన్నలలో రిజర్వేషన్లు ఖరారు

వీపనగండ్ల నవంబర్ 23, ప్రభాతవార్త;స్థానిక గ్రామపంచాయతీల రిజర్వేషన్లను ఆదివారం నాడు ప్రభుత్వం ఖరారు చేసిన విషయంతెలిసిందే వీటిని కలెక్టర్ కార్యాలయంలో డ్రిప్పు ద్వారా వీపనగండ్ల మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగింది. ఇందులో వివిధ గ్రామాలకు రిజర్వేషన్లు ఖరారు చేసినటువంటి విషయంలో రాజకీయ నాయకుల కనుసన్నలలో రిజర్వేషన్లు ఖరారు జరిగినట్లు స్థానిక బీసీ ఎస్సీ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. అయితే గ్రామపంచాయతీలో ఎస్సి, బీసీ ఓసి లకు జనాభా ప్రాతిపదిక పైన రిజర్వేషన్లు ఖరారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే వాటిని లాటరీ ద్వారా ఎంపిక చేయడం వల్ల కొన్ని గ్రామపంచాయతీలో జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్లు ఖరారు కావు అనేటటువంటి విఎయాన్ని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే కొన్ని గ్రామాలలో గతంలో ఉన్న రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఓసి, బీసీ రిజర్వేషన్లు ఖరారు కావడం విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అయితే స్థానికంగా బీసీ నాయకులు, ఎస్సీ నాయకులు ఎంతోమంది రిజర్వేషన్ల ఆధారంగా తమకు గ్రామపంచాయతీలలో ప్రాతిని లభిస్తుందని ఆశ వ్యక్తం చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు అనుకూలంగా ఉన్నటువంటి నాయకుల గ్రామాలలో వారికి అనుకూలంగా జర్నల్ రిజర్వేషన్లు వచ్చినట్లు ప్రజలు అంటున్నారు. అయితే బీసీ నాయకులు ఆశావాహులుగా ఉన్న గ్రామాలలో వారికి యాంటీగా రిజర్వేషన్లు ప్రకటించినట్లు తెలిసింది అని గ్రామాలలోని ఇతర వర్గాలకు సంబంధించిన వ్యక్తులు వాపోతున్నారు .

ఘనంగా సమగ్ర గృహ సంపర్క ప్రచారం

గృహ సంపర్క్ ప్రచారంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

బిజినేపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతి సేవలో వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబాలను కలుసుకోవడానికి చేపట్టిన గృహ సంపర్క ప్రచారం ఆదివారం పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రార్థన అనంతరం వెంకటేశ్వర ఆలయంలో కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి సమగ్ర గృహ సంపర్క ప్రచారం ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకొన్న ఆర్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఇంటింటికీ వెళ్లి సంఘ్ 100 సంవత్సరాల ప్రయాణాన్ని ఇంటింటికి వెళ్లి పరిచయం చేశారు. సమాజంలో మార్పు గురించి కుటుంబాలతో పంచ్ పరివర్తన్ పైన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చర్చించారు. దేశ స్వాతంత్ర పోరాటం జరుగుతున్న సమయంలోనే సంఘస్థాపన జరిగిందని, భారతదేశంలో మళ్లీ పరమ వైభవ స్థితిని పొందాలన్నా మన అన్ని సమస్యలు శాశ్వతంగా పరిష్కరించబడాలన్న అది కేవలం యావత్ హిందూ సమాజం సంగటితమవడం వల్లనే సాధ్యమని డాక్టర్ హెడ్గేవర్ స్పష్టమైన అభిప్రాయానికి వచ్చారని తెలిపారు. కులం భాష ప్రాంతం వేషభాషణలు మొదలైన వైవిధ్యాలని బేధాలు భావించి అసంఘటితమైన హిందూ సమాజాన్ని దేశం హిందుత్వం ఆధారంగా సంఘటితం చేయాలనే ఆలోచనతో వారు సంఘాన్ని స్థాపించారని వివరించారు. వ్యక్తి నిర్మాణ కార్య పద్ధతి, సంఘ కార్య వ్యాప్తి, సేవా కార్యము పై ఇంటింటికి తిరిగి వివరించారు. పంచ పరివర్తనలో భాగంగా సామాజిక సమరసత,పర్యావరణ పరిరక్షణ, స్వా ఆధారిత జీవనం, పౌర విధుల ఆచరణ, కుటుంబ ప్రబోధన్ విషయాలను స్పష్టంగా వివరించారు. గృహ సంపర్క ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రంతోపాటు స్టిక్కర్ అంటించారు. ఈ కార్యక్రమంలో పాలెం శ్రీ వెంకటేశ్వర రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ :ఎస్పీ డా. వినీత్

నారాయణ పేట, నవంబరు 23 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డా. వినీత్ మార్గదర్శకత్వంలో పేట జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. ఈ టోర్నమెంట్ నేడు ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ క్రీడా పోటీల్లో జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల నుండి 24 యువజట్లు పాల్గొనగా, అదనంగా పోలీస్, మీడియా,రెవెన్యూ శాఖల నుంచి ప్రత్యేక జట్లు కూడా పాల్గొననున్నాయి. యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం,జట్టు భావన,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, అలాగే పోలీస్-ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని బలోపేతం చేయడం ఈ టోర్నమెంట్ ముఖ్య లక్ష్యమని ఎస్పీ డా. వినీత్ తెలిపారు. సమాజ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొంటే చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండగలరని ఆయన పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే

వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబరు 23 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలం రేకులం పల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి వివాహ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రేకులంపల్లి మల్లికార్జున్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్, మైనార్టీ అధ్యక్షులు నజీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రేకులంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల సన్నిధిలో వీరాంజనేయ స్వామి భజన భక్తులు

దేవరకద్ర,నవంబరు 23 ప్రభాతవార్త: తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలు పాల్గొనడానికి తిరుమల చేరుకున్న చిన్న రాజమూరు శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి భజన బృం

భజన నిర్వహిస్తున్న వీరాంజనేయ స్వామి భజన బృందం

దం. శనివారం సాయంత్రం 6:00 నుండి రెండు గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి 6:00 గంటల వరకు అఖండ హరినామ సంకీర్తనలు ఆలపించారు. భజన సంకీర్తనలు ఆలపిస్తున్న శ్

45వ సారి రక్తదానం" చేసిన డా.టంకరి శివప్రసాద్ యాదవ్

రక్తదానం చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన జోగు అనిల్ అనే యువకుడికి యాక్సిడెంట్ కావడంతో అతనికి రెండు కాళ్ళు విరిగిపోయాయి. చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని "నిమ్స్ ఆసుపత్రిలో" చేర్పించారు. పేషంట్ కి సర్జరీ చేయడానికి "ఓ+పాజిటివ్" రక్తం అవసరం పడుతుందని వైద్యులు తెలియజేశారు. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు జోగు నరసింహ "రామచంద్రపూర్" గ్రామానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డా.టంకరి శివప్రసాద్ యాదవ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే స్పందించి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి "ఓ+పాజిటివ్" రక్తదానం చేయడం జరిగింది. రక్తదాత అయినా "శివప్రసాద్ యాదవ్" అనిల్ ప్రాణాలు కాపాడినందుకు వారి కుటుంబ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం "శివప్రసాద్ యాదవ్" మాట్లాడుతూ దీంతో కలిపి ఇప్పటివరకు "45సార్లు రక్తదానం" చేశానని అదేవిధంగా భవిష్యత్తులో నా వల్ల మరెన్నో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలియజేశారు.

అందరూ భక్తి మార్గంలో నడవాలి

గురుస్వామి మేకల భగవంతు

ఊట్కూర్, నవంబరు 23 ప్రభాతవార్త : మానవులంతా భక్తి మార్గంలో నడిచి, సమానత్వాన్ని సమాజానికి చాటి చెప్పే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని శ్రీ శబరి పీఠం ఊట్కూర్ సన్నిధానం గురుస్వామి మేకల భగవంతు అన్నారు. మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలో ఏడుగురు భక్తులకు అయ్యప్ప మాల ధారణ నిర్వహించారు. 48 రోజుల పాటు కఠోర నియమాలు, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్షను ఆచరించడం ద్వారా కుటుంబాలకు, గ్రామానికి శ్రేయస్సు కలుగుతుందని గురుస్వామి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని శివాలయంలో రఘు వీర్ గురుస్వామి మరోనలుగురికి అయ్యప్ప మాలధారణచేశారు. ఆ తర్వాత పాతపేట వీధిలోని అయ్యప్ప భక్తుడు బలరాం ఇంటిలో మాలధారణ చేసిన భక్తులకు అన్నప్రసాదం వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు శంకర్, తమ్మారెడ్డి, భానుచందర్, ముద్దం సునీల్, ముద్దంరాము, సందీప్, వెంకటేష్, మోనేష్ గౌడ్, బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామితో అయ్యప్ప స్వాములు

విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు

నారాయణ పేట, నవంబరు 23 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించారు. ప్రాథమికం నుండి ఉన్నత స్థాయి వరకు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఒకటవ తరగతి స్థాయిలో మోక్షిత మరాఠీ ప్రథమ స్థానం, తనుశ్రీ ద్వితీయ స్థానం సాధించారు. ప్రాథమిక స్థాయిలో ప్రణవ్ ప్రథమంగా, శ్రీనిధి ద్వితీయంగా నిలిచారు. మధ్యమికంలో పి. నందిత ప్రథమ, నితీష్ రెడ్డి ద్వితీయ స్థానాలు పొందారు. ఉన్నత స్థాయిలో వై.కృష్ణవేణి ప్రథమ, ఈ. నరేందర్ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు త్వరలో బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విజేతలు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొననున్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

ఎస్సై విక్రమ్‌పై అవినీతి ఆరోపణల పోస్టులు

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు

నవాబుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త: నవాబుపేట పోలీసు అధికారి ఎస్సై విక్రంపై పలు అవినీతి ఆరోపణల పోస్టులు వీడియోలతో పలు మీడియా ఛానళ్లలో వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నవాబుపేట పోలీస్ స్టేషన్కు సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారుల ఇరు వర్గాల దగ్గర సయోధ్య కుదిర్చి డబ్బులు ఆడిగి ఇవ్వకుంటే కేసులు పెడతానని చెప్పిన మాట వినకుంటే కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని సామాన్య జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని గత మూడు రోజుల నుండి కొందరు మీడియాను ఆశ్రయించిన వీడియోలు ఎస్ఐ విక్రంపై సోషల్ మీడియాలో పలుఛానళ్లలో చక్కర్లు కొడుతున్నాయి. మండల పరిధిలోని హనుమసానిపల్లికి సంబంధించిన ఓ యువతి ప్రేమ వ్యవహారంపై యువతి తండ్రి ఆత్మహత్య చేసుకుని మరణించడంతో యువకుని తరఫున వచ్చిన పెద్దమనుషుల మధ్య సయోధ్య కుదిర్చి ఇద్దరి నుండి డబ్బులు డిమాండ్ చేశారని వార్తలు వస్తున్నాయి. ఎస్ఐ విక్రమ్‌ను వివరణ కోరగా ఇవన్నీ అసత్య ఆరోపణలని నవాబుపేట పోలీస్‌స్టేషన్లో కేసులు ఎఫ్ఐఆర్ అయిన వ్యక్తులు కొందరు నాపై కావాలని ఈ ఆరోపణలు చేస్తున్నారని తను ఎవరిని డబ్బులు అడగలేదని ఎస్సై విక్రమ్ తెలియజేసారు.

సీఎం పర్యటనకు భారీగా హాజరు కావాలి

పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు

మద్దూరు, నవంబరు 23 ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గంలో నవంబర్ 24 సోమవారం జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి ఉమ్మడి మద్దూరు-కొత్తపల్లి మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు భారీగా హాజరవ్వాలని పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు కోరారు. ప్రజల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు వంటి ముఖ్య అంశాలపై సీఎం ప్రత్యక్షంగా మాట్లాడే ఈ సభ ఎంతో ప్రాధాన్యత కలిగినదని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు అధిక సంఖ్యలో, యువత ఉత్సాహంగా పాల్గొని తమ మద్దతు చాటాలని నర్సింహులు పిలుపునిచ్చారు. సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి మద్దూరు- కొత్తపల్లి మండల పరిధిలో గ్రామాల వారీగా ప్రజలను సమీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలు హాజరై సీఎం సందేశాన్ని వినాలని నర్సింహులు ఆకాంక్షించారు.

నర్సింహులు

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

వనపర్తి, నవంబరు 23 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని 33/11 కెవి ఉప కేంద్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి 28ఎంవిఎలతో పాటు అదనముగా1.5 ఎంవిఎ పవర్ ట్రాన్స్ఫార్మర్ శాంక్షన్ కావడం జరిగింది. సోమవారం పవర్ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేయడం కొరకు ఉదయము 9 గంటల నుండి 11 గంటల వరకు పట్టణం బాలనగర్‌లోని 33/11కెవి ఉప కేంద్రం నుండి విద్యుత్ సరఫరా అయ్యే ప్రాంతాలకు అంతరాయం ఉంటుంది. బాలనగర్, నర్సింగయ్యపల్లి రోడ్డులోని డిగ్రీ కాలేజ్, మెటర్నిటీ చిల్డ్రన్ హాస్పిటల్, అప్పయ్యపల్లిరోడ్డు, నందిమల్ల గడ్డ, వశ్య నాయక్ తాండ, పాత బజార్, కుమ్మరి గేరి, సవరం స్ట్రీట్, కమలానగర్, గాంధీనగర్, రాయి గడ్డ కాలనీ, రాంనగర్ కాలనీ, బ్రహ్మంగారి వీధి, శారదనగర్‌కాలనీ చిట్యాలరోడ్డు, శ్వేతా నగర్, తిరుమల కాలనీ, వల్ల బ్‌నగర్, పీర్లగుట్ట, బండారు నగర్, పాన్గల్ రోడ్, గాంధీ చౌక్, భగత్ సింగ్ నగర్ మెట్‌పల్లితో పాటు లెవెన్ కెవి చిన్న గుంటపల్లి ఫీడర్, లెవెన్ కె.వి గోపాల్పేట్ ఫీడర్, 11 కెవి రాజాపేట ఫీడర్‌లోని ప్రాంతాలకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుంది. ఆప్రాంతాలలోని గృహ, వ్యాపార, పరిశ్రమ ల వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని సుధాకర్ ఏఏఈ, టిజి ఎస్‌పిడిసిఎల్, వనపర్తి టౌన్ కోరారు.

మహా పడిపూజతో ఆధ్యాత్మిక శాంతి

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

అయ్యప్ప స్వామి మహా పడిపూజ గోడ పత్రిక ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని జగదాంబకాలనీలో కొలువైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో డిసెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న అయ్యప్పస్వామి సామూహిక మహాపడిపూజ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని, సన్మార్గాన్ని ప్రసాదించే మహోత్సవమని, ఇట్టి సామూహిక అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించే అవకాశం సాధారణ భక్తులకు కల్పించడం గొప్ప అవకాశం అని పేర్కొంటూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గురుస్వామి మెట్టుకాడి శ్యాంసుందర్, గురుస్వామి నగేష్ అయ్యప్ప స్వాములు వెంకటేష్, రాకేష్, రాహుల్, నాయకులు ఫయాజ్, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫిల్మ్ టు.. బిగ్ స్క్రీన్

- కంటెంట్ రైటర్ నుంచి డైరెక్టర్ దాకా..
- ఎడిటింగ్ నుంచి ఎడిటర్ దాకా
- రాయినిపల్లి నుంచి రామోజీఫిల్మ్ సిటీ వరకు..
- యువ దర్శకుడిగా రాణించి..
- నాలుగు ఉత్తమ అవార్డులు వరించి..
- సినిమా రంగంలో రాణిస్తున్న బాలబ్రహ్మం

సినిమా అంటేనే అదో లోకం.. ఓ ప్రపంచం. అందులోకి వెళ్లాలని చాలా మంది అనుకు న్నా అందరికీ అవకాశాలు అందవు. అందినా మధ్యలోనే వెనుతిరుగుతారు. సినిమా అంటే సాంకేతికత, కళ, నటన, సృజనాత్మకత వంటి అంశాలు కలిసి ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తాయి. ఇందులో ఏదో ఒకరంగంలో రాణిస్తే కానీ సినిమా రంగంలో ముందుకు సాగలేము. సినిమా రంగంలో రాణించాలంటే బ్యాక్ గ్రౌండ్ కాదు..పరిచయాలు పెద్ద స్థాయిలో ఉండాలి లేదంటే ఆర్థికంగా అయినా బలంగా ఉండాలి..లేదా ఏదైన రంగంలో పూర్తి పరిజ్ఞానం అయినా ఉండాలి.. చిన్నప్పటి నుంచి నాటకాలు చూస్తూ గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఓ యువకుడు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కంటెంట్ రైటర్ నుంచి ఎడిటర్‌గా డైరెక్టర్‌గా ఎదుగు తున్నాడు పాలమూరు బిడ్డ..పాన్‌గల్ మండలం రాయినిపల్లి గ్రామానికి చెందిన బాలబ్రహ్మ స్క్రీన్ నేమ్ శ్రీమద్ బాలు. రాబిన్ద్ర రత్న పురస్కార్ 2025లో ఉత్తమ దర్శకుడు అవార్డుపొంది అందరి దృష్టి ఆకర్షించాడు. షార్ట్‌ఫిలీం నుంచి బిగ్ స్క్రీన్ దాకా యువ డైరెక్టర్ ప్రయాణంపై ప్రత్యేక కథనం.

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త :

నటుడు దన్‌రాజ్ తో అవార్డు అందుకుంటూ

సన్మాన కార్యక్రమంలో..

డైరెక్షన్ చేస్తూ..

సినిమా అంటే ఇష్టం..

బాలబ్రహ్మం అలియాస్ శ్రీమద్ బాలు తల్లిదండ్రులు పద్మ, కురుమయ్య. స్వగ్రామం వనపర్తి జిల్లాలోని రాయినిపల్లి గ్రామం. విద్యాభ్యాసం మొత్తం వనపర్తిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లో పూర్తి చేశాడు. అందరిలాగానే చిన్నప్పటి నుంచి సినిమాలు చూస్తూ పెరిగాడు. గ్రామంలో చిన్నతనం నుంచి పౌరాణిక నాటకాలు (బ్రహ్మంగారి నాటకం, మల్లికార్జున స్వామి నాటకం) ప్రదర్శించేవారు. అందులో అతని నాన్న కూడా పాల్గొనేవారు. అవన్నీ చూస్తూ పెరిగిన తనకు చిన్నతనం నుంచి కళల పట్ల ఇష్టం పెరిగింది. అది కాలక్రమేణా సినిమా వైపు నడిపించింది. దీంతో తనకు చిన్నపటినుంచి సినిమా అంటే ఇష్టం పెరిగేలా చేసింది. ఇంటర్ అయిన తర్వాత 2018 సంవత్సరంలో చిన్న లఘు చిత్రాలతో ప్రయాణం మొదలై..తర్వాత కొన్ని రోజులు వనపర్తి లోకల్‌లో ఉండే ఒక ప్రముఖ కేబుల్ టీవీ ఛానల్ లో కంటెంట్ రైటర్‌గా పనిచేస్తూ అక్కడ వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తూ యూట్యూబ్‌లో చూసి వీడియో ఇంకా ఫోటో ఎడిటింగ్ నేర్చుకొని మెల్లిగా ప్రయాణాన్ని మొదలు పెట్టాడు. అలా 2 సంవత్సరాలలోనే ఎడిటర్‌గా చాల రకాల వీడియోస్ చేసి తన దైన శైలిలో రాణిస్తున్నాడు. అందులో కొన్ని షార్ట్ ఫిలిమ్స్, వీడియో ప్రకటనలు, పోస్టర్స్, డాక్యుమెంటరీ ఫిలిమ్స్ చేయటం జరిగింది అందులో కొన్ని వాటికీ అవార్డ్స్ కూడా వచ్చాయి. తర్వాత హైదరాబాద్ వెళ్లి సినిమాల గురించి ఇంకా లోతుగా తెలుసుకోవాలని నిర్ణయించుకొని ఎవరు పరిచయం లేకపోయినా ధైర్యం చేసి కృష్ణానగర్ వెళ్లాడు. అక్కడ సరైన పరిచయాలు లేకపోవడంతో కొన్ని రోజులు ఇబ్బందులు ఎదర్కొని మెల్లిగా పరిచయాలు పెంచుకొని కొన్ని టీవీ సీరియల్స్‌కి వర్క్ చేశాడు. తర్వాత తెల్సిన స్టూడియోలో ఎడిటర్‌గా కొన్నాళ్లు చేసి తిరిగి వనపర్తికి వచ్చాడు. తదనంతరం తాను తీసుకున్న ఒక నిర్ణయం జీవితాన్ని మార్చింది. ఒక గమ్యం వైపు నడిపించింది.

టర్నింగ్ పాయింట్..

సరైన పరిచయాలు లేక తిరిగొచ్చినా తనకు ఒక ఆలోచన వచ్చింది. అదే మనకి ఎవరు అవకాశాలు ఇవ్వరు. అలాగే పెద్దగా పరిచయాలు కూడా లేవు. అందుకే నాకు తనకు తానే అవకాశం కల్పించుకోవాలని నిర్ణయించుకున్నాను. అప్పుడే వనపర్తిలో ఒక ఎడిటింగ్ అండ్ డబ్బింగ్ స్టూడియో పెట్టాలని అనుకోని స్నేహితులతో కలిసి శ్రీకారం చుట్టాడు. తర్వాత లఘు చిత్రాలకు తానే ఖర్చుపెట్టి నిర్మించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో తనతోపాటు చాలా మంది కొత్త వాళ్లకి అవకాశాలు కూడా కల్పించాడు. అలా 80కి పైగా వీడియోస్ లో తీసాము అందులో షార్ట్ ఫిలిమ్స్, ప్రభుత్వ ప్రకటనల వీడియోస్, జానపద పాటలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోస్, రాజకీయ ప్రకటనలు, డాక్యుమెంటరీస్ ఇలా చాలా ప్రాజెక్టులు చేశారు.

కావ్య మాలిని లఘు చిత్రం...

2025 జూన్ లో కావ్య మాలిని అనే లఘు చిత్రం నిర్మించారు. నిర్మాతగా లక్ష్మణ్ నాయుడు మండ్ల ఉన్నారు. ఈ లఘుచిత్రం "ప్రస్తుత కాలంలో అమ్మాయిల పట్ల జరుగుతున్న లైగిక వేధింపుల నుంచి అమ్మాయిలు ఎలా ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని " అని మంచి సందేశంతో ఈ లఘు చిత్రం నిర్మించారు. ఈ లఘు చిత్రం పీజే ప్రొడక్షన్స్ "యూట్యూబ్ ఛానల్ మీరు చూడవచ్చు. దీనికి ఉత్తమ దర్శకుడు అవార్డు పొందారు.

ఇవీ అవార్డులు..

- రాబిన్ద్ర రత్న పురస్కార్ 2025 లో "ఉత్తమ దర్శకుడు " అవార్డు (కావ్య మాలిని షార్ట్ ఫిలిం)
- నేషనల్ ప్రీమియర్ అవార్డు 2022-23 లో "ఉత్తమ దర్శకుడు " అవార్డు (నిశ్శబ్దం అనే షార్ట్ ఫిలిం)
- ఉగాది పురస్కార్ 2023లో "ఉత్తమ దర్శకుడు " అవార్డు (డాక్యూమెంటరీ ఫిలిం)
- సకలకళాఉత్సవ్ 2023లో "ఉత్తమ దర్శకుడు " అవార్డు (చమ్కీల అంగిలేసి కవర్ సాంగ్)

ప్రోత్సాహం లేకున్నా.. పోటీలో ఉన్నా..

కావ్య మాలిని లఘు చిత్రంతోపాటు ఇంకా పలు డాక్యుమెంటరీలు ఫిలిం ఫెస్టివల్స్‌కి నియామకం అయ్యాయి. మంచి థియేటర్ సినిమా తీయాలనేదే నా కోరిక. అందుకు గాను తొందరలో ఒక మంచి కథతో మిమల్ని మెప్పించడానికి మీ ముందుకు వస్తాను. చిత్ర పరిశ్రమలో ప్రోస్తాహం చాల తక్కువ. అయినా సరే పట్టు వదలకుండా ప్రయత్నం చేస్తే ఏదో ఒకరోజు విజయం సాధిస్తాం. అలాగే సినిమా అంటే ఇష్టం తో పాటు మనం బతకడానికి కూడా ఏదో ఒక పని నేర్చుకోవటం ఉత్తమం, ఎందుకంటే ఆర్థికంగా బాగుంటేనే ఏమైనా చేయడానికి ఉత్సాహం వస్తుంది.

- శ్రీమద్ బాలు, రాయినిపల్లి గ్రామం , పాన్‌గల్, వనపర్తి

ఎస్పీ రావుల గిరిధర్‌కు, ఘనమైన వీడ్కోలు...!!

(మొదటి పేజీ తరువాయి)

కాలమంతా బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, ప్రజా భద్రతాభివృద్ధి దిశగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సంస్కరణ చర్యలు, అవగాహన యత్నాలు చేపట్టి, జిల్లాలో శాంతి భద్రతల బలోపేతానికి అహర్నిశం కృషి చేసినందుకు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని, ఎస్పీ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో, బాల్యవివాహాల నిర్మూలనలో, సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నాయకత్వం విశేషమైనది. ప్రజలకు దగ్గరగా ఉండే పోలీసింగ్ పద్ధతిని అమలులోకి తీసుకువచ్చి, సేవలో సమగ్రత నిబద్ధతకు కొత్త ప్రమాణాలు నెలకొల్పారు. జిల్లా మొత్తానికీ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ప్రజల తరఫున మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ మాట్లాడుతూ ఈ నేల మీద అడుగుపెట్టిన తొలి క్షణం నుంచి ఈ జిల్లా నాకు విధి కంటే ఎక్కువగా ఒక కుటుంబం లాంటిది అయింది. నన్ను ఆదరించి, నమ్మి, అండగా నిలిచిన జిల్లా వాసులందరికీ నా హృదయపు ప్రణామాలు. పోలీసింగ్ అనేది ఒక్కరితో సాధ్యపడే పని కాదు..ప్రజల సహకారమే శాంతి సూత్రం, భద్రత తీరాన్ని నిర్మిస్తుందని ఈ నేలపై గడిపిన ప్రతి క్షణం నా హృదయంలో ఒక జ్ఞాపకం ప్రతి చిరునవ్వు, ప్రతి ఆశీర్వాదం నా జీవితంలో ఒక వెలుగు. నేడు నేను ఇక్కడి నుంచి ప్రయాణం మొదలు పెడుతున్నానని వనపర్తి అనే చిన్న బిందువు ప్రేమతో నిలిచి ఉంటుంది. నన్ను ఇంతగా నమ్మిన ఈ జిల్లాకు మరింత శాంతి మరింత ప్రగతి, మరింత గౌరవం జరగాలని నేను మనసారా కోరుకుంటానని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి బండి అపర్ణ, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మగువకు సారె చీర.. మహిళా సాధికారతే ధ్యేయం..

అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

వంగూరు, నవంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మగువకు ఇందిరామ్మ చీరను అందించి పుట్టింటి ఆడపడుచుకు తోబుట్టువులు ప్రేమానురాగాలతో పెట్టె చీరసారెను అందించి మగువలా అభ్యున్నతికి పాటుపడుతామని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అయన పేర్కొన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తుందని , మహిళలను ఆర్థికంగా సామాజికంగా ప్రోత్సహిస్తూ ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమం త్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటిన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, నాయకులు అల్వాల్ రెడ్డి, క్యామా మల్లయ్య, యాదగిరి రావు, ఐకెపి అధికారులు స్థానిక మండల నాయకులు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నం ..

వాల్మీకి బోయల అభివృద్ధికి కృషి .. భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణ

వంగూరు, నవంబరు 23 ప్రభాతవార్త: గతఎన్నికల ముందు ఇచ్చినమాటను నిలబెట్టుకొని నమ్మిన ప్రజలకు అండగా ఉంటానని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ అన్నారు. ఆదివారం వంగూరు మండల వాల్మీకి బోయ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి బోయ భవన నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వంగూరు, ఉల్లంపల్లి, వెల్మలపల్లి గ్రామాలలోని వాల్మీకి బోయాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. వంగూరు మండలకేంద్రంలో నిర్మించే భావననిర్మాణానికి రూ.10 లక్షల సహాయం అందిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా రామాయణ రచయిత మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని, వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే వాటికీ సహకరిస్తానని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి వారసులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం నేడు భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో వంగూరు వాల్మీకి బోయ సంఘం మండల అధ్యక్షులు పెంకుల పర్వతాలు, నాయకులు అందుగుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమ నేత మాలె బాలప్ప కన్నుమూత

నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమ శ్రేణులు

మాలె బాలప్ప (ఫైల్)

ఊట్కూర్, నవంబరు 23 ప్రభాతవార్త : ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ నేత మాలె బాలప్ప (48) కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర సమాఖ్య కోసం సాగిన మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన బాలప్ప, కేసీఆర్ నాయకత్వంలో 2001లో జరిగిన పోరాటాల నుండి ముందుండి పనిచేసిన నాయకుల్లో ఒకరుగా గుర్తింపు పొందారు. గత వారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన బాలప్ప, చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉద్యమ సమయంలో రైలురోకో, వంటవార్పు, సకల జనుల సమ్మె, తెలంగాణ ధూంధాం వంటి అఖిల ప్రజా కార్యక్రమాల్లో ఆయన కీలక భూమిక పోషించారు. తెలంగాణ రాష్ట్రం కోసం చురుకైన పాత్ర పోషించిన బాలప్ప కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఉద్యమ నాయకులు కిష్టయ్య, కృష్ణ మినాన్, పొర్ల కిష్టయ్య, బోయ కథలప్ప, లాటి అంజప్పలు డిమాండ్ చేశారు. బాలప్ప మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్, ఉద్యమ నాయకులు మాల కిష్టయ్య, కృష్ణ మినాన్, పొర్ల కిష్టయ్య, బోయ కథలప్ప, లాటి అంజప్ప, దుర్గప్ప తదితరులు తీవ్ర సంతాప

మండలంలో సర్పంచ్‌ల రిజర్వేషన్ల ఖరారు

నంగునూర్, నవంబరు 23,ప్రభాతవార్త :
మండల పరిధిలోని 25 గ్రామా పంచాయతీల రిజర్వేషన్లను రెవెన్యూ అధికారులు ఖరారు చేశారు. మండల పరిధిలోని సంతోష్‌నగర్(ఎస్టీ జనరల్), ముద్దంపూర్,నంగునూర్,ఘనపూర్(ఎస్సీ జనరల్),ఖాతా, బద్దివడగా(ఎస్సీ మహిళా),ఖానాపూర్,పాలమాకుల,సిద్దన్నపేట(బీసీ జనరల్),రాజగోపాల్‌పేట,అంక్షాపూర్,ముండ్రాయి(బీసీ మహిళా), రాంపూర్,మైసంపల్లి,నాగరాజ్‌పల్లి,గట్లమల్యాల,అప్పలాయచెరువు ,వెంకటాపూర్,తిమ్మాయిపల్లి(జనరల్),జెపితండా,కొండరాజ్‌పల్లి, నర్మెట, అక్కెనపల్లి,దర్గాపల్లి,కోనాయపల్లి(జనరల్ మహిళ)లకు కేటాయించారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: మహేందర్‌యాదవ్



చిన్నకోడూరు,నవంబరు 23,ప్రభాతవార్త: కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని..ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ కానుక ఇందిరమ్మ చీర అందించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని అల్లీపూర్‌లో ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ మహిళల ఆత్మగౌరవం పెంచే విధంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు.కార్యక్రమంలో సీఎలు రాణి, సమత, వీవో లీడర్లు అర్చన, పావని, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహంకాళి యాదగిరి, శానకొండ రాజు, కోడల నాగరాజు,మహంకాళి మల్లేశం, ఇర్మల్ల ముత్యం, కామ మహేష్‌బాబు, భూమయ్య, ఉడుత ఎల్లయ్య, మీసం కనకయ్య, మీసం పెద్ద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో రేపు వాహనాల పార్కింగ్ వేలం

కొమురవెల్లి, నవంబరు 23, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఈనెల 25న వాహనాల పార్కింగ్ కోసం వేలం వేయడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి ఆదివారం తెలిపారు. మండల కేంద్రంలోని కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో ఉదయం 10.30కి గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయి ఉండరాదన్నారు. ఇతర గ్రామం నుంచి వేలం పాటలో పాల్గొనే వారు తమ గ్రామ పంచాయతీ నుంచి సాల్వెన్సీ సర్టిఫికెట్ తీసుకరావాలన్నారు. వేలం పాటకు ముందు గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించాలన్నారు. వాహనాల పార్కింగ్ డిపాజిట్ రూ.20 వేలు చెల్లించి వేలం పాటలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. వేలం పాట దక్కించుకున్న వారు మూడు రోజుల్లో 50 శాతం డబ్బులు చెల్లించాలన్నారు. మిగితా డబ్బు 15 రోజుల్లో చెల్లించాలన్నారు.

ఎన్నికల కోసం కాంగ్రెస్ సర్కార్ కొత్త డ్రామా

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు : మహేష్

కొమురవెల్లి, నవంబరు 23, ప్రభాతవార్త :
స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళల ఓట్ల కోసం కాంగ్రెస్ సర్కార్ చీరల పంపిణి పేరిట కొత్త డ్రామాకు తెరలేపిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్పుల మహేష్ మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన రెండు యేండ్ల నుంచి గుర్తుకు రానీ మహిళలు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలో ఉన్నంత కాలం బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేస్తే కాంగ్రెస్ సర్కారు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చీరల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ సర్కార్ హయాంలో 18 యేండ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేస్తు కాంగ్రెస్ సర్కారు మహిళ సంఘాల సభ్యులకు మాత్రమే పంపిణీ చేస్తూ మరో సారి మహిళలను మోసం చేయడానికి సర్కారు కుట్రలు చేస్తుందన్నారు.మహిళలకు కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిణ గుణపాఠం తప్పదన్నారు.

సత్యసాయిబాబా 100వ జయంతి

కొమురవెల్లి, నవంబరు 23, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం కొండపాక శ్రీ సత్యసాయి సంజీవిని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్‌కేర్‌అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా100వ జయంతి సందర్భంగాఅన్నదానంచేశారు.ోఆలయఅధికారులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షురాలికి

సత్కారం చేసిన మండల నాయకులు



కొమురవెల్లి, నవంబరు 23, ప్రభాతవార్త :
జనగామ డిసిసి అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతరిని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మకర్త లింగంపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులుగౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల కార్యదర్శి స్వాములపల్లి రమేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ పాల్గొన్నారు.

సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ఆరాధనలు

చౌటకూరు,నవంబరు23,ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం కోతకాలపు కృతజ్ఞతార్పణల పండగ ప్రత్యేక ఆరాధనలు పాస్టర్ రెవ యం రవికుమార్ సుధర్మ ప్రిస్బిటర్ ఇంచార్జీ గురువుల ఆధ్వర్యంలో స్థానిక కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. రెవ ఎఆర్ సాలోమోన్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై కోతకాలపు పండగ దేవుని సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో పాస్టరేట్ ఆఫీస్ బేరార్స్ కె గాబ్రియేల్, బి మాణిక్యం, డి ప్రేమ్ కుమార్, సంఘ పెద్దలు బి దేవయ్య, గౌని ప్రేమ్ సాగర్, కమిటి సభ్యులుబి పురషోత్తం, జి కరునాకర్, బి ప్రభుకిరణ్, డి సామ్‌సన్, లోకల్ యూత్ సెక్రటరీ బి చక్రపాణి, సభ్యులు ప్రసనన, సుకుమార్, మధు, కిరణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతం ఖాయం

కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్
గజ్వేల్,నవంబరు23 ప్రభాతవార్త:

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నక్క రాములుగౌడ్

సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం ఖాయమని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తూంకుంట ఆంక్షరెడ్డికి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధిష్టానం మహిళలకు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని, కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పార్టీ బలోపేతం కోసం పార్టీ వెన్నంటే ఉంటూ పార్టీ కార్యకలాపాల్లోచురుకుగా పాల్గొన్నా రన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా తూంకుంట నర్సారెడ్డి ఉన్నప్పుడు అభివృద్ధియే ధ్యేయంగా పనిచేశారని గుర్తుచేశారు. తూంకుంటనర్సా రెడ్డి వారసురాలైన తూంకుంట ఆంక్షరెడ్డికి కాంగ్రెస్‌పార్టీలో సముచిత స్థానం దక్కిందన్నారు. రాష్ట్ర యువజన విభాగంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినట్లు అధిష్టానం గుర్తించడంతో అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందన్నారు. తూంకుంట నర్సారెడ్డి ఆశీస్సులతోఆంక్షరెడ్డికిజిల్లా అధ్యక్షపదవి లభించడం అభినందనీయ మన్నారు.
ఆంక్షరెడ్డికి జిల్లా అధ్యక్షురాలిగా నియమించడంతో కార్యకర్తల్లో నూతనుత్తేజం పొందారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి అశోక్‌కుమార్‌గుప్త, ఎస్సీసెల్ పట్టణ నాయకులు మన్నె అరుణ్‌కుమార్, పూదరి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి ఆర్థిక సాయం

చేర్యాల,నవంబర్ 23,ప్రభాతవార్త:చేర్యాల పట్టణంలోని తూర్పు గుంటూరు పల్లికి చెందిన ఎలా శ్రీదేవి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పళ్ళా రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించి పార్టీ నాయకులతో ఆర్థిక సహాయం ఐదు వేలు అందించారు.చేర్యాల పట్టణ మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య.మాజీ కౌన్సిలర్ మంగోల్ చంటి,నాలుగు మండలాల యూత్ అధ్యక్షులు శివగారి అంజయ్య. బిఆర్ఎస్వి చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం,పార్టీ మూడో వార్డు అధ్యక్షులు భూమిగారి రాజేందర్,బాచి తదితరులు ఉన్నారు.

కూతురు మృతితో తల్లి ఆత్మహత్య

ఝరాసంగం, నవంబరు 23, ప్రభాతవార్త: కన్న కూతురు నియోనియా వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మానసికంగా అవస్థలుపడి జీవితంపై విరక్తిచెంది తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఎల్‌గోయి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కథనం ప్రకారం ఇందు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన బోయిన వెంకట్, లావణ్య దంపతుల కుమార్తె ఐసు (3) నిమోనియా వ్యాధితో అవస్థలు పడుతుండగా చికిత్సకోసం హైద్రాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స అందుకుంటూ ఐసు ఈ నెల22న కానరాలిలోకానికి చేరుకోగా సాయంత్రం స్వగ్రామమైన ఎల్గోయిలో కన్నీటి వీడ్కోలు పలికారు. కన్న కూతరుకు మూడేళ్లకు నూరేళ్లు నిండటంతో మానసికంగా క్షోభించి తల్లి లావణ్య జీవితంపై విరక్తి పెంచుకుని ఇంట్లో ఉరిపెట్టుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి జహీరాబాద్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ వివరించారు.

శతజయంతి ఉత్సవాల్లో కార్పొరేటర్ సింధు



రామచంద్రాపురం,నవంబరు23,ప్రభాతవార్త:భగవాన్‌శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయా సేవ సమితి భేల్ టౌన్‌షిప్ కన్వీనర్ రామ్‌గోపాల్,సత్యవతి,ప్రవీణ్ పాల్గొన్నారు. ఎల్ఐజి కాలనీలో శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడిపూజలో కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పేదింటి ఆడబిడ్డకు పుస్టెమట్టెలు

గజ్వేల్‌టౌన్,నవంబరు23ప్రభాతవార్త: దౌల్తాబాద్‌మండలంసూరంపల్లి గ్రామానికి చెందిన వర్గంటి అనితనాగేష్ లకూతురు అక్షయవివాహానికిహైద్రాబాద్‌కు చెందినని మ్మశంకంఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీమున్నూరు కాపు అధ్యక్షుడు చందానర్సింలుద్వారా పుస్తె మట్టెలను అందజేశారు .గంగిశెట్టి నర్సింలు, నాయిని సందీప్, బారు అరవింద్‌అల్వాల యాదగిరి, పిడిచెడ్ శ్రీనివాస్,చిందం రాజయ్య, వర్గంటికిరణ్ పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు ఆర్థిక సహాయం

గజ్వేల్, నవంబరు 23 ప్రభాతవార్త:గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబమైన గుజ్జ లావణ్య కుమార్తె వివాహం సందర్భంగా విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెంసారిక శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డివివాహానికిహాజరైనూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు చిట్కులశివారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర అభివృద్ధికి తనవంతు సహకారం

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నర్సారెడ్డిని సన్మానిస్తున్న ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి

గజ్వేల్, నవంబరు 23 (ప్రభాతవార్త):
గజ్వేల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, సిసిఐ మానిటరింగ్ సభ్యుడు శివారెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు శేఖర్‌గుప్త, గురుస్వాములు దుర్గయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తూంకుంట ఆంక్షరెడ్డిని సన్మానిస్తున్న ఈదుగాని శివులు

గజ్వేల్, నవంబరు 23 (ప్రభాతవార్త):
సిద్దిపేట జిల్లాలో యువ నాయకు రాలు తూంకుంట ఆంక్షరెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్లహర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నాయకుడు ఈదుగాని శివులు పేర్కొన్నారు. ఆదివారంగజ్వేల్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని మహిళకు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళల పట్ల ఉన్న గౌరవమే నిదర్శనమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్తారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీ- ముగ్గురికి గాయాలు

క్షతగాత్రులను అంబులెన్స్‌లో సంగారెడ్డి ఆసుపత్రికి తరలిసఉన్న సిఐ అనిల్‌కుమార్

చౌటకూరు, నవంబరు 23, ప్రభాతవార్త: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని చక్రియాల్ గ్రామానికి చెందిన మిన్పూర్ పండరి తనకు చెందిన ద్విచక్ర వాహనంపై సుల్తాన్‌పూర్ వైపు నుంచి మిన్పూర్‌కు వెళుతున్న క్రమంలో హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి, నానక్‌రాం గూడ ప్రాంతాలకు చెందిన సాయినద్గురు, వెంకటప్రసాద్‌లు టేక్మాలు మండలం బొడ్మట్‌పల్లి గ్రామంలో బంధువు ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొని ద్విచక్ర వాహనంపై తిరిగి వెళుతున్న క్రమంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి. క్షతగాత్రులను అటుగా వెళుతున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్ గమనించి ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్‌లో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

ముగింపు సమావేశం దృశ్యం

హుస్నాబాద్ రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండలం గాంధీ నగర్ గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఏడు రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో వాలంటీర్లు గ్రామ ప్రజలతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ గంగాధర్ ముఖ్య అతిథిగా, ప్రత్యేక అతిథిగా స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం సంతోషిణి పాల్గొని వాలంటీర్ల సేవా కార్యక్రమాలనుఅభినందించారు. అనంతరంఏర్పాటుచేసినసమావేశంలో మాట్లాడుతూ వాలంటీర్లుగ్రామపరిసరాలు,స్కూల్ ప్రాంగణం,రహదారుల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, శుభ్రత అవగాహన,క్లీన్ అండ్ గ్రీన్ ఇంటింటి సర్వే,ర్యాలీ ద్వారా ప్రజా చైతన్యంలాంటివి చేశారని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన కార్యక్రమాలుగ్రామానికిఆదర్శంగానిలిచాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించిన ప్రోగ్రాంఆఫీసర్ తిరునహరి రణధీర్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ముగింపు కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ఎస్ రాజు, బివాల్య, వి సదాశివ్, ఎల్లయ్య, సిహెచ్ విద్యాసాగర్, ఎస్ సత్యనారాయణ, బి చందు, సిహెచ్ రాజ్ రెడ్డి, ఎస్ అశోక్, వెంకటేష్, మమత, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రెగ్యులర్ కార్యదర్శిని నియమించండి

పందిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్లెక్సీ దృశ్యం

హుస్నాబాద్‌రూరల్, నవంబరు 23, ప్రభాతవార్తమండలంలోని పందిల్ల గ్రామానికి డిప్యూటేషన్‌పై వచ్చిన కార్యదర్శి రాజేందర్‌ను గ్రామం నుండి తొలగించి తమకు రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు పందిల్ల బస్టాండ్ ఆవరణలో ఆదివారం సాయంత్రం పెక్సీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటేషన్ పై గ్రామానికి వచ్చిన కార్యదర్శి రాజేందర్, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని, ఇక్కడ గతంలో పని చేసిన శ్రీనివాస్ ఇక్కడి నుండి బదిలీ కావడంతో సతీష్ అనే కార్యదర్శికి పోస్టింగ్ ఇచ్చారని అయితే ఆయన డిప్యూటేషన్‌పై గాంధీనగర్‌కు వెలల్లగా ఆయన స్థానంలో ముత్తన్నపేట గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్న రాజేందర్ డిప్యూటేషన్‌పై తమ గ్రామానికి వచ్చారని, వచ్చిన ఆయన గ్రామ ప్రజలకు కనీసం అందుబాటులో ఉండక పోగా, గ్రామంలోని సమస్యలనుగురించి వివరిస్తే పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆయనను గ్రామం నుండి తొలగించి తమ గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని వారు ముక్త కంటంతో డిమాండ్ చేశారు. ఈ విషయంలో మండల ప్రజా పరిషత్ అధికారికి రెండు రోజుల క్రితమే వినతి పత్రం సమర్పించామని ఆయన స్పందించని కారణంగానే నేడు రోడ్డుపై ప్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్లెక్సీని ఏర్పాటు చేసిన వారిలో గ్రామానికి చెందిన దాదాపు ముప్పై మంది యువకులు ఉన్నారు.

కార్యదర్శిగా రాజేందర్‌ను కొనసాగించండి

హుస్నాబాద్ రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త
హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా డిప్యూటేషన్‌పై వచ్చిన రాజేందర్‌నే కొనసాగించాలని గ్రామస్థులు శనివారం రోజున మండల ప్రజా పరిషత్ అధికారి రమేష్‌కు వినతి పత్రం అందజేసినట్లు ఆదివారం రోజున విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విడుదల చేసిన ప్రకటనలో తమ గ్రామానికి డిప్యూటేషన్‌పై వచ్చిన కార్యదర్శి రాజేందర్‌పై అదే గ్రామానికి చెందిన వ్యక్తులు కావాలనే ఉద్దేశపూర్వకంగా ఇటీవల ఎంపిడివోకు తప్పుడు ఫిర్యాదు చేశారని, రాజేందర్ తమ గ్రామంలో ప్రజలకు అందుబాటులోనే ఉంటూ అన్ని పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. కావున పందిల్ల కార్యదర్శిని బదిలీ చేయకుండా ఎదావిధిగా కొనసాగించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త: పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో ఆదివారం 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆదివారంను ఆనందంగా గడిపారు. నాడు తమకు విద్యాబుద్ధి నేర్పిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య, గురువుల మధుమతి, సుధా, అరుణ, కులకర్ణి, రఘు, ధర్మారెడ్డి, నర్సింలు, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం పట్టణ కమిటి ఎన్నిక

చేర్యాల,నవంబర్ 23,ప్రభాతవార్తచేర్యాల పద్మశాలి సంఘం పట్టణ కమిటీని ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో అధ్యక్ష,కార్యదర్శులను జిల్లా కమిటిఆధ్వర్యంలోఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా కొక్కుల సురేందర్,పాము బాలనర్సు,కోశాధికారిగా మలిపెద్ది వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతన కమిటీని సంఘ పెద్దలు వీరబత్తిని సత్యనారాయణ,ఆడెపు వెంకయ్య, గోనె హరి,కూరపాటి మధు కుల సంఘము సభ్యులు తదితరులు అభినదించారు.

అనుమానంతో వ్యక్తిపై దాడి

పుల్‌కల్,నవంబరు23, ప్రభాతవార్త: తమ పెంపుడు కుక్క మృతికి కారణం నర్సింలు కుటుంబమే అంటూ బంటు మల్లయ్య కుటుంబ సభ్యులు నర్సింలుపై దాడి చేసిన సంఘటన ఉమ్మడి పుల్‌కల్ మండలంలో కలకలం రేపింది. ఎస్ఐ కథనం ప్రకారం... చౌటకూ